31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 23 నవంబర్ 2025

పేజీలు : 8

## 37 మందిలో 25 మంది మహిళలే...!



**చురకలు విలేఖరి,హైదరాబాద్, నవంబర్, 22 :** డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన 37 మంది మావోయిస్టులలో 25 మంది మహిళా నక్స లైట్లు ఉన్నారు.వారంతా భారీగా ఆయుధాలు అప్పగిస్తు ప్రభుత్వానికి లొంగిపోయారు.మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోవాల్సిందిగా అడవిలో ఉన్న వారిని కూడా డీజీపీ కోరారు.303 రైఫిల్స్, జీ3 రైఫిల్స్, ఏకే 47లు, ఎస్ఎల్ఆర్, భారీగా బుల్లెట్స్ అప్పగించారని చెప్పారు.లొంగిపోయిన వారిలో 25 మంది మహిళా మావోయిస్టులకు ప్రభుత్వం నుంచి పునరావాసం కల్పించాలని నిర్ణయించినట్టు చెప్పారు.లొంగిపోయిన వారిలో మావోయిస్టు పార్టీ అగ్రనేత ఆజాద్, అప్పాసీ, నారాయణ, ఎర్రాలు చాలా కీలక పాత్ర పోషించారు.ఆలాంటి వారు లొంగిపోవడం పార్టీకి నష్టం కలిగిస్తుందని విప్లవ అభిమానులు భావిస్తున్నారు.సాంబయ్య అలియాస్ ఆజాద్ 31 ఏళ్లుగా,అప్పాసి నారాయణలు 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి నెల రోజుల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేశారు.

## జూబ్లీహిల్స్ స్ఫూర్తితో స్థానిక గెలుపు

- ఎమ్మెల్యే కౌశిక్ చేసిందేమి లేదు
- సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీనా?
- మతాన్ని అడ్డుపెట్టుకొని బండి రాజకీయం
- కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్



**చురకలు ప్రతినిధి,హుజూరాబాద్,నవంబర్ 22 :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ జోస్యం చెప్పారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, అభివృద్ధి పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని,ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు. కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సన్నవడ్లు పండించిన రైతులకు బోనస్ కోసం రూ.200 కోట్లు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం వేసిందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం రూ. 60 కోట్ల నిధులు, మైనారిటీల సంక్షేమం కోసం రూ.220 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

**హుజూరాబాద్ పరువు తీస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

కేసీఆర్ ఇంట్లో నుండో లేక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంట్లో నుండో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు లబ్దిదారులకు ఇవ్వడం లేదని ప్రణవ్ అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అయన ప్రశ్నించారు. ఇది ప్రోటోకాల్ ఉల్లంఘించడమేనని అన్నారు. రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం కేసులు పెడుతోందని కౌశిక్ రెడ్డి చెప్తున్నారని, కానీ అధికారులను బెదిరించడం, మీడియా వారిని కొట్టడం, గవర్నర్ ని తిట్టడం,

2లో

## జగిత్యాల డిసిసి అధ్యక్షునిగా నందయ్య





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 22 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజంగి నందయ్యను నియమిస్తూ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె సి. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని 30 జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో జగిత్యాలకు గాజంగి నందయ్యను డిసిసి అధ్యక్షునిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నియమాకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఏ ఐ సీ సీ ప్రధాన కార్యదర్శి అధికారికంగా విడుదల చేసిన ఒక ప్రకటన లో వెల్లడించారు. కాగా ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షునిగా ఉన్న నందయ్య జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ సర్పంచ్ గా కూడా పని చేశారు. నందయ్య నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

### డబ్బులు అడిగితే

## రోకలి బండతో కొట్టండి..నేనే జైలుకు వెళ్త

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (22) :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,నిర్మాణం పెరిట ఎవరైన డబ్బులు అడిగితే రోకలి బండతో కొట్టండి..నేనే జైలుకు వెళ్తనని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నంలోని రైతువేదికలో మండలానికి చెందిన 29మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందించేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేస్తున్నారని వరుస ఫిర్యాదులు వస్తున్నాయని లబ్ధిదారుల నుండి ఎవరైనా డబ్బులు అడిగితే రోకలి బండతో కొట్టండి..అవసరం అయితే నేనే జైలుకు వెళ్త అని డబ్బులు అడిగితే నేరుగా కాల్ చేయాలని ఎమ్మెల్యే లబ్ధిదారులకు బరోసా నిచ్చారు. లబ్ధిదారులు ఇంటిని త్వరతిగతిన పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న రుపాయలు 5 లక్షలు పోందలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి,నేమురి సత్యనారాయణ, ఎలేటి చిన్న రెడ్డి, సున్నం సత్యం,అసతి పెద్ద రాజం,గుంటి దేవయ్య,జాజల జగన్ రావు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం..

## రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

- అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం
- ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 22 :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నా యని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మహిళా ఉన్నతి..తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలి కార్యక్రమాన్ని శని వారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు

2లో

## సీఎం సలహాదారుడిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 22 :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శనివారం హైద్రాబాద్ సీఎం రేవంత్రెడ్డి సలహాదారు వేం సరేందర్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యావర్రోడ్డు విస్తరణలో 284 మంది తమ స్థలాలు కోల్పోయే అవకాశం ఉందని, నష్టపరిహారం టెడిఆర్ కింద 2023లో గత ప్రభుత్వం జీవో జారీ చేసిందని, టిడిఆర్కు తక్కువ విలువ,అవగాహన లోపంతో అప్పుడు నిలిచిపోయిందన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శేషాద్రిని రెడ్డి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,నవంబర్ 22 :** జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా ఐపిఎస్ అధికారిణి శేషాద్రిని రెడ్డి శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన శేషాద్రిని రెడ్డికి ఎస్పీ అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## వాల్గొండలో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి,మల్లాపూర్,నవంబర్ 22 :** మల్లాపూర్ మండలం వాల్గొండలోని పురాతన శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి ప్రత్యేక పూజలు చేసారు.ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలుజ్ అభిషేకం నిర్వహించారు.ఆలయ చరిత్ర గూర్చి వివరించారు.శాలువాతో సన్మానం చేసి,ఆలయం యొక్క ప్రతిమని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి యస్. నారాయణ, మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి ఉన్నారు.

## ధర్మపురి రిజర్వేషన్లు ఖరారు

**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 22 :** ధర్మపురి మండలంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ ల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఆరేపల్లి జనరల్,దొంతపూర్ ఎస్సీ మహిళ, మగ్గిడి ఎడపల్లి జనరల్ మహిళ,జైన ఎస్సీ మహిళ, కోసునూరుపల్లి జనరల్ మహిళ, తీగల ధర్మారం బీసీ జనరల్, గాదపెల్లి జనరల్, దోనూర్ ఎస్సీ మహిళ, రాజారం బిసి జనరల్, దమ్మన్నపెట్ జనరల్ మహిళ, నక్కల్ పెట్ ఎస్సీ మహిళ, దుబ్బలగూడెం ఎస్టి మహిళ,బోదెర నక్కల చెరువు గూడెం ఎస్టీ జనరల్ ఎస్సీ జనరల్,తుమ్మెనాల ఎస్సి జనరల్, నర్సయ్య పల్లె జనరల్,బుద్దేష్ పల్లె బిసి మహిళా, ఆక్సయి పల్లె ఎస్టి జనరల్, నేరెళ్ల జనరల్, గోవింద్ పల్లె జనరల్ మహిళా, నాగారం ఎస్సీ జనరల్, కమలాపూర్ జనరల్,బూరుగు పల్లె బిసి మహిళా, రాయపట్నం జనరల్, తిమ్మాపూర్ జనరల్ మహిళాగా రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 22 :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెళ్ల శ్రీధర్ బాబు అన్నారు.ఈ మేరకు హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును మార్కెట్ కమిటీ చైర్మన్ వై నాలా రాజు ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు నాయకులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి వీరితో చర్చించారు. ప్రతి గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు దిశగా పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అని స్థానాల్లో గెలుపు గేయంగా పనిచేయాలి అన్నారు. తల్లి వెళ్లిన వారిలో భాద్రపు శంకర్ ,పిడుగు శంకర్,లింగాల రాజయ్య,చొప్పరి శేఖర్, కోలా నరేందర్ గౌడ్,బూస తిరుపతి ,గడ్డం శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# ఉపాధి అవకాశాల పేరిట మోసం

**-నిందితుడి అరెస్టు...**
**రిమాండ్‌కు తరలింపు**
**వివరాలు వెల్లడించిన**
**-డిఎస్పి రఘు చందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 22 :** గల్ఫ్ దేశాల్లో ఉపాధి కల్పిస్తానని మోసం చేసిన ఓ మోసగాన్ని జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.శనివారం జగిత్యాల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడకు చెందిన కెవిన్ ఎడ్విన్ దుబాయ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని అమాయకులైన నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ క్రమంలో ఎడ్విన్ మాయ మాటలు నమ్మి జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి మోసపోయాడన్నారు.తాను మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేయగా,జిల్లా పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకున్నట్లు వెల్లడించారు.అతని విచారించి నిందితుని బ్యాంకు అకౌంట్లు,క్రెడిట్, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీస్ విచారణలో గతంలో ఎడ్విన్ కూడా కొందరి మాయగాళ్ల చేతిలో మోసపోయినట్లు తెలిసిందన్నారు.తాను ఇదే తరహాలో మోసపోయి గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ అవకాశాల పేరిట గల్ఫ్ ఆశావాహులను మోసం చేస్తున్నట్లు డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో రూరల్ సీఐ సుధాకర్,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక



**మొదటి పేజీ తరువాయి...**ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, కొమిరిశెట్టి విజయ, షేక్ సాబేర బేగం, రాణి, చైర్మన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ స్ఫూర్తితో స్థానిక గెలుపు



**మొదటి పేజీ తరువాయి...**పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం లాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి హుజురాబాద్ పరువు తీస్తున్నారని,ఇకనైన ప్రజలకు సేవ చేయాలని అయన కోరారు.

**కేటీఆర్‌కు కేసులంటే ఎందుకు భయం?**

ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా రూ. 50 కోట్ల పైచిలుకు దుర్వినియోగం చట్టవిరుద్ధం కాదా అని ప్రణవ్ ప్రశ్నించారు. కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు ఇది లొట్టపీస్ కేసు అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.

**బండి, ఈటెల అభివృద్ధికి కృషిచేయాలి**

బీజేపీ నాయకులు బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరినొకరు విమర్శించుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు. ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని, మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం, సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించడం లేదన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులూ గూడూరు స్వామి రెడ్డి, సొల్లు బాబు, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, యేముల పుష్పలత, కె ఆర్ టైలర్ భిక్షపతి, మొలుగూరి ప్రభాకర్, పాకాల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలి

**-కరీంనగర్ సీనియర్ డివిజన్ మేనేజర్ శివ నాగప్రసాద్**



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 22 :** ప్రతి ఒక్కరూ జీవిత బీమా కలిగి ఉండాలని, అందుకోసం జీవిత బీమా ఏజెంట్లు తమ బాధ్యతగా భావించి వారిపై పాలసీలు చేయించాలని ఎల్ఐసి కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే శివ నాగ ప్రసాద్ అన్నారు.ఎల్ఐసి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్‌లో ధర్మపురి విద్యా సదస్సు క్యాంపెన్ ను శనివారం నిర్వహించారు.ఇటీవల జీవిత బీమా ఏజెంట్లకు ధర్మపురి విద్యా సదస్సు పేరుతో నిర్వహించిన పోటీలో విజయం సాధించిన ఏజెంట్లతో నిర్వహించిన ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌డిఎం మాట్లాడుతూ చాలామందికి సరిపడా ఇన్సూరెన్స్ లేకపోవడంతో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఎన్నో కుటుంబాలు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని,అలాంటి పరిస్థితులు జరగకుండా కుటుంబానికి సరిపడా భీమా కలిగి ఉండాలని సూచించారు. బీమా పాలసీలు తీసుకున్న సమయంలో ప్రతి ఒక్కరూ తాము పొదుపు చేసిన డబ్బులకు ఏ బీమా కంపెనీ గ్యారెంటీ ఇస్తుందో ఆలోచించి తీసుకోవాలని, కేవలం లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు మాత్రమే ప్రభుత్వ గ్యారెంటీ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర రావు, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, ప్రొడక్ట్ మేనేజర్ పాండురంగారావు,జగిత్యాల సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం. బలరామకృష్ణ,ధర్మపురి,మంతెని శాఖల మేనేజర్లు శుబాకరరావు,ఇందారపు రామ్ కిషన్,జగిత్యాల శాఖ ఏబీఎం శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించకుంటే కటకటాలే...!

**-ఆస్తులు వెనక్కి తీసుకునే అవకాశం**

**-వయోవృద్ధులకు వేధింపుల నుంచి రక్షణ**

**-అవగాహన కల్పిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 22 :** ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులు ప్రతి రోజు తమను కన్న కొడుకులు, కూతుళ్లు, కొడళ్లు నిరాధరణకు గురి చేస్తున్నారని, పోషించడం లేదని తమ భూములను బలవంతంగా రిజిస్ట్రేషన్లు చేయించుంటూ ఆతర్వాత తమను ఇంట్లోంచి గెంటి వేస్తున్నారని జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, డివిజన్లోని ఆర్థివోలకు పలువురు వయోవృద్ధులు ఫిర్యాదులు చేస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలో 60 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లు...**

కరీంనగర్: 1,88,465,జగిత్యాల : 1,20,227,పెద్దపల్లి : 1,06,938, రాజన్న సిరిసిల్ల: 79,377,భారత ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టాన్ని తీసుకవచ్చింది. ఈ చట్టం ప్రకారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులను నిరాధారణకు గురి చేసిన వారిని ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్థివో విచారించి భృతి ఇప్పించాలి. తల్లిదండ్రుల నుండి బలవంతంగా కానీ, మాయమాటలు చెప్పి వారి పిల్లలు భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఆ తల్లిదండ్రులు తమ భూములను తీసుకొని కూడా తమ పిల్లలు తమను నిరాధరిస్తున్నారని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి తిరిగి వారి తల్లిదండ్రుల పేరిట ఆస్తిని మార్పిడి చేస్తారు. తీర్పులు పాటించకపోతే 3 నెలల జైలుశిక్షతో పాటు జరిమానా విధించే వీలుంది.

**వృద్ధుల సంరక్షణకు చర్యలు...**

**హరి అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి....**

**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్...**

కలెక్టర్ల ఆధ్వర్యంలో నయోవృద్ధుల కేసులను సంబంధిత ఆర్డివోలు పరిష్కరిస్తున్నారు. సెక్షన్ 21 ప్రకారం వయోధికుల ప్రాణాలకు, ఆస్తులకు వేధింపుల నుండి పోలీస్ శాఖ తగు రక్షణ కల్పించాలి. తమ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ శాఖలు అన్ని తెలంగాణలోని జిల్లాలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి సేవలు అందిస్తున్నాయి. కన్నవారిని నిరాధరిస్తే ట్రిబ్యునల్ అధికారులైన ఆర్డివోలు 3 నెలల జైలుశిక్ష, జరిమానా విధించే వీలుంది. సీనియర్స్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్రెడ్డిని కోరాం. కేంద్ర ప్రభుత్వం 2019లో వయోవృద్ధుల చట్టంలో చేసిన సవరణలను పార్లమెంట్ సమావేశాల్లో పెట్టి ఆమోదించాలని కోరుతున్నాం.



## మైనార్టీ బాలికల పాఠశాలలో టిఏల్ఎం మేళా



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 22 :** ధర్మపురిలోని మైనారిటీ బాలికల పాఠశాలలో శనివారం టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి గా ధర్మపురి మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను వీక్షించి విద్యార్థుల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాడపాక జ్యోతి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 22 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల సుజాత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, స్థానిక నాయకులు ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ సీఎం సహాయనిధి నుండి రూ.3లక్షల ఎల్వోసిని సుజాత చికిత్స నిమిత్తం మంజూరు చేయించారు. శనివారం మంజూరైన ఎల్వోసిని సుజాతకు హైద్రాబాద్లో అందించారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్కు సుజాత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకుడు మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (22) :** జగిత్యాలజిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామాపూర్ గ్రామానికి చెందిన చెని ప్రసాద్(38) బీపీతో మృతి చెందాడు. శనివారం కుంటుబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత ఐదు రోజుల క్రితం ప్రసాద్ కు మెదడులో నరాలు చితికి పోవడంతో నిజామాబాద్ ప్రైవేటు ఆసుపత్రిలో లో చేర్పించారు.కాగ శుక్రవారం ప్రసాద్ మృతి చెందాడు.మృతుడికి భార్య లావణ్య, మరియు ఇద్దరు కుమారులు రిషి ,కాంతు ఉన్నారు.మృతుడు గ్రామంలో జాతరకు సంబంధించిన పూసలా వస్తువులు అమ్ముకొని జీవనం కొనసాగించేవారు ప్రసాద్ మృతి పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.ప్రసాద్ కుంటుబన్ని ప్రభుత్వం అదుకోవలని గ్రామస్తులు కోరారు.

## ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్ మహసభ జెండా ను కుడలి వద్ద అవిష్కరణ చేశారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల సాదనకోసం కృషి చేయ్యలని సుచాంచారు.ఈకార్యక్రమంలో నాయకులు నేమురి సత్యనారాయణ,చెగోండ శ్రీనివాస్, పెండెల సాయన్న, గడ్డం శేఖర్,సబ్బని రవి,పిట్టెల భుమయ్య,గడ్డం మహేష్,పీట్టెల రవి, లస్మయ్య,అరుణ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాదం ప్రారంభం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,నవంబర్ 22 :** మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అదివారం నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిననున్నట్లు అయ్యప్పస్వామి ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. శనివారం వారు మట్లాడుతూ నవంబర్ 23 నుండి జనవరి 07 వరకు అయ్యప్ప స్వామి దీక్షపరులకు మధ్యహ్నాం 12:30 నుండి 3 గంటలవరకు బిక్ష సౌకర్యం ఉంటుందని, ఇతర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప స్వామి దీక్ష పరులు ఆలయంలో బిక్షకు వచ్చి ఈ అవకాశం ను వినియెగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి మంత్రి అంజయ్య, కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి పుజ్జగిరి శ్రీనివాస్, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్, కమిటీ సభ్యులు అవుట్ల లక్ష్మణ్, పుల్ల చిన్నయ్య, కోటగిరి తిరుమల చారి,బండి మణిదీప్, అయ్యప్ప స్వామి దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరికోతకు తప్పని "గోస"...!

- ఒకే సారి కోతకు వచ్చిన వరి పోలాలు
- అధిక ధరలతో అన్నదాతల అవస్థలు
- టైర్ల మిషన్లు నడవక బెల్టు మిషన్ల కొరత
- యంత్రాల కొరతతో రైతులకు తప్పని నిరీక్షణ
- ఉన్న యంత్రాలకు పెరిగిన డిమాండ్
- పంటపొలాలలో పొక్కి పోతున్న వరి పైరు






**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (22) :** రైతులు వర్షకాలం లో అదిక మెత్తం లో వరిపంట ను సాగు చేశారు.ఈ సంవత్సరం మెదటలో వర్షలు లేక పంట చెతికీ వచ్చిన క్రమం లో వర్షాల కారణంగా చెతికోచ్చిన పంట నెలపాలు అయింది ఉన్న పంట ను కోసుకొవలనుకుంటే యంత్రల కోరతతో రైతుకు అదనపు భారం పడుతుంది.వరిదాన్యం కోతకు రావడంతో యంత్రాలకు ఫుల్ డిమాండ్ పెరగింది.అన్ని ప్రాతంలలో పంటలు ఓకె సారి చెతుకు రావడంతో యంత్రాల కొరత ఏర్పడుతోంది.ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ కారణంగా వరి కోతకు భూతడి అడ్డు రావడంతో టైర్ల మిషన్లు నడవకపోవడం,బెల్ట్ మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల్లో వరి పంట సాగు కాగా జిల్లా వ్యాప్తంగా ఒకే సారి వరి పంట చేతికి రావడంతో యంత్రాల కు డిమాండ్ పెరిగింది.దీంతో ఇదే అదునుగా భావించిన యంత్రాల నిర్వాహకులు గంటకు రూ.3 వేల రూపాయల పైనే డిమాండ్ చేస్తుండడం తో అన్నదాతలు చేసేదిలేక అడిగినంతా ఇస్తూమిన్నకుండిపోతున్నారు. ఒకేసారి వరి కోతలు రావడం అకాల వర్షాలతో పంట నేలకొరగడంతో కూలీలతో కోత పనులు చేయించడం కష్టంగా మారింది.దీంతో పాటు కూలీల డిమాండ్ బాగా పెరగటం వల్ల యంత్రాలపైనే మొగ్గుచూపాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. రైతులు వరి కోత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ప్రతి యేడాది కొన్ని కొన్ని ప్రాంతాల్లో ఒక్కోసారి వరి కోత పనులు ప్రారంభం అయ్యేవి.ఈ ఖరీఫ్ సీజన్ లో తుఫాన్ ప్రభావం వల్ల వరి పంటలు ఒకేసారి కోతలకు రావడంతో వరి కోత యంత్రాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో టైర్ల మిషన్, మరికొన్ని ప్రాంతాల్లో బురదగా ఉన్న ప్రాంతాల్లో బెల్టుమిషన్లు వాడేవారు. అయితే ఈ సారి ఇటీవల కురిసిన వర్షాలకు పొలాల్లో నీరు ఉండడంతో టైర్ల మిషన్ల ద్వారా వరి కోత చేసేందుకు వీలు కాక అందరూ బురదలో తిరిగే బెల్టు మిషన్ల పై ఆధారపడ్డారు.దీని వల్ల ఉన్న అరకొర బెల్టుమిషన్లతో రైతులు రాత్రింబవళ్లు పంటలను కోస్తున్నారు.రాత్రి సమయా ల్లో మంచు కారణంగా పంట కోతలు సక్రమంగా జరగక వరి ధాన్యం నేలపాలు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పెరిగిన యత్రాల కర్చులు...**

హరివేస్టర్‌లతో వరికోతకు అదనపు కర్చులు అవుతున్నయత్రలు సమయానికి దోరకటం లేదు.వరిపైరును కోసెందుకు రైతులు హర్వెస్టర్‌ల కోసం నిరిక్షణ తప్పటం లేదు టైరు హర్వెస్టర్ గంటకు రూ.2 వేలు మెదలు 2500 వరకు ఉంది.బెల్టు మిషన్ 3500 మెదలు 4 వేల వరకు పడుతోంది.తగిన యత్నాల తో ఉన్న హరివేస్టర్‌లతో రైతులు రోజుల తరబడి నిరిక్షణ చేసి మరి కోతలు ఛేసుకునే పరిస్థితి ఉంది.

**ముందే డబ్బులు ఇస్తామన్నా దొరకడం లేదు..**

**అనురెడ్డి సాయిరెడ్డి ... రైతు యామపుర్**



రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను.ఇటీవల కురిసిన తుఫాన్ ప్రభావంతో పంట మొత్తం నేల కొరిగింది.నేలకొరిగిన పంటను కొస్తామంటే వరికోత మిషన్లు దొరకటం లేదు.హార్వెస్టర్ల నిర్వాహకులకు డబ్బులు అడ్వాన్స్ ఇస్తామన్నా దోరకటం లేదు.

**యంత్రలకు ఫుల్ డిమాండ్ ఉంది...**

**సున్నం భుమన్న ...రైతు వేములకుర్తి**



పంట చేతికందే సమయానికి తుఫాన్ వచ్చింది.తుఫాన్ వల్ల సాగు చేసిన పంట మొత్తం నీటమునిగింది. పంట మొత్తం నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లింది.ఉన్న వరిని కొస్తామంటే మిషన్లు దొరుకుతలేవు వరికోత యత్రలకు ఫుల్ డిమాండ్ ఉంది.

## లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాల అందజేత



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 22 :** మెట్‌పల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మెట్ పల్లి మండలానికి చెందిన 63 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొసిడింగ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఏవైనా ఇబ్బందులుంటే తనను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 22 :** మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు శనివారం రాజారాం ట్రస్టు చైర్మన్ ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ జి.రాజ రత్నాకర్ ఏకాగ్రత పెంపొందించుకోవడం ఎలా,జ్ఞాపక శక్తి పెంపొందించుకుంటు విజయాన్ని స్వంతం చేసుకునే నైపుణ్యాన్ని,శిక్షణను అందించారు.విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుంటూ ఆనందంగా విజయ పథంలో ముందుకు సాగాలని, విద్యార్థిని విద్యార్థుల సక్సెస్ కుటుంబానికి, దేశానికి అద్భుతంగా ఉపయోగ పడాలన్నారు.రాజారాం ట్రస్టు కోశాధికారి జి.లావణ్య విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, రాజారామ్, జగదీశ్వర్, రజిత, చంద్రయ్య, కవిత, సరస్వతి, కొమురయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 22 :** జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ పైడిపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, సిరికొండ రాజన్న, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, నాయకులు సత్యనారాయణ, దశరథరెడ్డి, గంగారాం, రమేష్, రాము, రాజేందర్, భాస్కర్, సంతోష్, పవన్ సింగ్, పుష్పరెడ్డి, లావణ్య, గోపి, భానుప్రియ, లక్ష్మి, పద్మ, లక్ష్మి, కవిత, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మల్లికార్జున స్వామి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల సుప్రసిద్ధ మల్లికార్జున స్వామి ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఉగాది వరకు షట్టి వారాలుగా కొనసాగుతాయి.ఈ నేపథ్యంలో ఎలబోయిన వారి వంశీయుల ఇంటి నుండి మల్లికార్జున స్వామి పల్లకిని బంతి పూలతో అలంకరించిన పల్లకిని జూలపల్లి గ్రామంలో డోల్ వాయిద్యాల మధ్య యాదవులంతా కలిసి ఊరేగింపు నిర్వహిస్తారు. అలాగే మల్లికార్జున స్వామి ఆలయాన్ని అలంకరణ చేశారు. ప్రసిద్ధిగాంచిన జూలపల్లి మల్లన్న ఈ వేడుకలకు గాను కమాన్ పూర్ మండలం తో పాటు ఉమ్మడి జిల్లా తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం రోజున జూలపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్ననుంది.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మక్కాన్ సింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా రామగుండం ఎంఎల్‌ఏ మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ నియమితుల య్యారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఉత్తర్వులను విడుదల చేశారు. మక్కాన్ సింగ్ రెండోసారి పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టడం జరిగింది. ఇటీవల పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష పదవి కోసం ఆశాబాహులు దరఖాస్తులు చేసుకోగా మళ్లీ యధావిధిగా మక్కాన్ సింగుకే పెద్దపల్లి జిల్లా పగ్గాలను అందజేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మక్కాన్సింగ్ అధ్యక్షుడిగా ఉండటంతో పాటు జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని పెద్దపల్లి జిల్లా అధ్యక్ష పదవిని మార్పు చేయలేదు. ఎట్టకేలకు ఆశాబాహుల ఆశలు అడియాశలు అయ్యాయి. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మక్కాన్ సింగ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం

**-ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది**
**-ఈ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు**
**-జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు. ఈరోజు కరీంనగర్ లో జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్‌లను నియమించడం జరిగిందని వారు అన్నారు. మండల ఇంచార్జ్‌లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయకులను కలుపుకొని మండలాల మరియు గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని వారు అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహిళలను, విద్యార్థులను, యువకులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని వారు అన్నారు. మండలంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్ లపైన ఉంటుందని వారు అన్నారు.

**జాగృతి మండల ఇంచార్జ్ వివరాలు**

చొప్పదండి -రంగరవేణి లక్ష్మణ్. చిగురుమామిడి-మేకల తిరుపతి. తిమ్మాపూర్. గుండేటి తిరుపతి, యాకూబ్. మానకొండూర్- కొత్తూరు రఘు, హుస్సేన్, వంగల విరాచారి రామడుగు- అంకం శివరాణి, సంగీతారెడ్డి. గంగాధర- శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్. గన్నేరు వరం - గాలిపెల్లి రత్నాకర్, దుర్శెట్టి లక్ష్మణ్, హుజురాబాద్ - బుడిగె పర్శారం గౌడ్, జమ్మికుంట- పెండ్యాల మహేష్, శంకరపట్నం -చంటి శ్రీనివాస్, సైదాపూర్ -రాజ్ కుమార్, సురేందర్ రెడ్డి, ఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్., వీణవంక- కుతాడి శ్రీనివాస్, కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్., కొత్తపల్లి -ఎంఏ రాజీ, పుసాల పవన్., తదితరులను మండల ఇంచార్జ్‌లుగా వేయడం జరిగింది.

# ప్రజలకు సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం

**-పోలీస్ అధికారులకు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 22 :** శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్య మని, పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించ గలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాల న్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమన్ని. దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈశిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన, దృష్టి సమస్యల నిర్ధారణ, అవసరమైన మందులు, సూచనలు అందించారు. రోజువారీ ఒత్తిడి, ఫీల్డ్ పనులు, రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని, వైద్యులు పేర్కొన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్ ,రవి, నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహేష్ బి.గితే తెలిపారు.

## బాధితునికి ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 22 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మంగలి చంద్రమౌళి గత కొద్దికాలంనుండి గుండె సమస్య, కిడ్నీతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం శనివారం వెళ్లి పరామర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్టరవి మాదిగ కానపురం లక్ష్మణ్ మాదిగ, గుండా థామస్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు ఇరిగి భాను, ఎలగందుల బిక్షపతి మాదిగ, చదుమల శోభారాణి, నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రహల్లాద మాదిగ, అందె సామ్యూల్ మాదిగ, గుండెల్లి దేవ రాములు మాదిగ, బరుకుటం తిరుపతి మాదిగ, శనిగారపు నరేష్ వర్మమాదిగ, సందీప్ కుమార్ మాదిగ, స్వామి మాదిగ, తదితరులు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు, త్వరగా కోలుకుంటావని మనోధైర్యం కల్పించారు.

## వ్యాసరచన పోటీలో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి

**-కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అంశంపై వ్యాచరచన పోటి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 22 :** పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా సేవ కేంద్రంలోని శ్రీ సత్య సాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్రం వారు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై సెప్టెంబర్ మాసంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ఎల్లారెడ్డిపేట మండలం జెడ్పిహెచ్ఎస్, రాచర్ల గొల్లపల్లి లో 9వ, తరగతి విద్యార్థిని ల్యాగల త్రిపుర రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన శుభ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి, సిరిసిల్ల మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీమతి సుధా పూర్ణచందర్ జేసీ సత్యసాయి నిత్యాన్న సేవ ట్రస్ట్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమెంటో, బాబా వారి ఫోటో అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, డిస్ట్రిక్ట్ బాలవికాస్ కోఆర్డినేటర్ శ్రీకొక్కుల బాలరాజు సమితి ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ శ్రీ ఎలిగేటి శ్రీనివాసు పాల్గొన్నారు.

# సంఘానికి ప్రభుత్వం నుంచి సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తా

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** గొర్రెల పెంపకం దారుల కు వెన్నుదన్నుగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు హైదరాబాదులో వెలిచాల రాజేందర్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్రావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు ఇతరత్రా నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరీంనగర్ జిల్లాకు పెద్ద సంఖ్యలో అందేలా సంబంధిత మంత్రి వాకటి శ్రీహరి తోనూ ప్రత్యేకంగా చర్చిస్తానని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం దార్ల సమస్యల పరిష్కారానికి సహకార సంఘం చైర్మన్, సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నిబంధనలకు అనుకూలంగా బాధ్యత యుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ సంఘంగా మంచి పేరు తీసుకురావాలని రాజేందర్రావు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ మార్చ్‌కు ఎంపికైన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

**-హైదరాబాద్ నుండి గుజరాత్ వరకు జరగనున్న యూనిటీ మార్చ్**
**-సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా యాత్ర**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 22 :** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా దేశమంతటా భారత ప్రభుత్వం ఏడాది పాటు ఉత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా దేశం నలుమూలల నుండి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో నవంబర్ 23 అంటే నేటి నుండి నవంబర్ 30 వరకు వారం రోజుల పాటు యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తుంది. దీనికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి హుజురాబాద్ మండలం చిన్నపాపయ్య పల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపికయ్యాడు. గతంలో ప్రవీణ్ రెడ్డి విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై పోరాడారు. ప్రస్తుతం బిజెపి యువమోర్చాలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవంబర్ 23 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి యూనిటీ మార్చ్ ప్రారంభమై నాగపూర్, ఇండోర్ మీదుగా గుజరాత్ లోని ఐక్యతా విగ్రహం (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు వేలాదిమందితో ముగుస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముక్కలుగా ఉన్న దేశాన్ని, 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, అయన స్ఫూర్తితో దేశమంతా ఐక్యతగా ఉండాలని, వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. గుజరాత్ లో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని, ఐక్యతా సందేశాన్ని దేశప్రజలకు ఇస్తారని తెలిపారు. జిల్లా నుంచి యూనిటీ మార్చ్ కి తనను ఎంపిక చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అయన కృతజ్ఞతలు తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-ఎక్సైజ్ ఎస్సై రాకేష్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 22 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంథని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ ఏ రాకేష్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల మరియు గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల పై అవగాహన విద్యార్థులకు నిర్వహించారు. నేడు 18 సంవత్సరాల నుండి 30సంవత్సరాల లోపు విద్యార్థులు యువకులు డ్రగ్స్‌కు ఆకర్షితులయ్యే అవకాశం ఉందని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.డ్రగ్స్ వ్యసనం అనేది మన జీవితాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యార్థులు అటువంటి అలవాటులకు పోకుండా శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ముఖ్యంగా మన ఆరోగ్యాన్ని,మానసికంగా ఎన్నో అనర్ధాలు వస్తాయని పేర్కొన్నారు. మద్యానికి దూరంగా ఉండాలని గంజాయి వంటి వాటి జోలికి పోకూడదని పేర్కొన్నారు.గంజాయి అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని దీంతో జైల్ జీవితాలు గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు.డ్రగ్స్ కేసులో పట్టుబడిన వారికి సుమారు 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం అవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ కే పావని మరియు కళాశాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**



**చురకలు విలేఖరి,మల్లాపూర్ నవంబర్, 22 :**

యువత, తల్లిదండ్రు లకే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రత్న పద్మావతి అన్నారు.శనివారం మెట్ పల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఈనాటి కుమారులు, కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యతరాహిత్యం అన్నారు.ఈనాటి స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకుముందు పాఠశాలలో కీ. శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం నిర్మించిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు.చదువుల తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం మరచి పోలేని అనుభూతి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, డియస్పి రాములు, జిల్లా విద్యా అధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ , రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ మచ్చుకంటి భూమేశ్వర్, తహసీల్దార్ రమేష్ గౌడ్ , యంఈవో దామోదర్ రెడ్డి , విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్, లోక్ అదాలత్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## క్రైస్తవ నాయకుల సభను విజయవంతం చేయండి



**చురకలు ప్రతినిధి (మంథని) నవంబర్ 22 :** ఈనెల 24న మంథనిలో నిర్వహించనున్న క్రైస్తవ నాయకుల సదస్సును విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శాంతిరాజు, నిర్వాహకులు అంకరి కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు.మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో ఈ నెల 24న సోమవారం జరిగే అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకుల సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఏఐసీఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజ్ ముఖ్య అతిథిగా వస్తున్న నేపద్యంలో.. మంథని నియోజక వర్గ క్రైస్తవ నాయకులు, మేధావులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాల్య వివాహా రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని తక్కళ్ళపల్లి,జయ్యారం గ్రామాలలో విలేజ్ ఆర్గనైజేషన్ సదస్సులో బాగంగా మహిళా సంఘ సభ్యులకు బాల్యవివాహ నిరోధక చట్టం 2006 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలను గురించి వివరించడం జరిగింది, మరియు మానవ అక్రమ రవాణా వాటి యొక్క అర్థాలను వివరిస్తూ, బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్ధాలను గురించి వివరించడం జరిగింది ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని వివరించడం జరిగింది మరియు లింగ సమానత్వం మరియు 100, 1098, 181,112,14446 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివో ఏ సుకన్య, కోశాధికారులు : మాలతి,మాదవి,ఎస్ హెచ్ జి ఎస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,బుక్స్ పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 22 :** వీణవంక మండలం గంగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శోభారాణి అధ్యక్షతన స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్. బాటిల్,గొడుగు10నోట్ బుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్‌ను గంగారం గ్రామానికి చెందిన పింగిలి మహేందర్ రెడ్డి మేడ్చల్‌లో సీఐగా చేస్తున్నారు.గ్రామంపై మమకారంతో ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ తెలిపారు. సిఐని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పింగిలి కోమల్ రెడ్డి, పింగిలి సంజీవరెడ్డి, బైరెడ్డి సాయిరెడ్డి మాజీ ఎంపీటీసీ కాసం వీరారెడ్డి, దేవయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం : సీపీ అంబర్ కిషోర్ ఝూ

**-సురక్షిత ప్రయాణం అందించడానికి సిద్ధం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి - ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్%డ%బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి,తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్, వేగనియంత్రణ సూచికలు,రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే గుర్తించి రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయముతో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి వాటికీ నివారణ మార్గాలు చేస్తూ రోడ్ ప్రమాదాల సంఖ్య తాగించడం జరుగుతుంది.అతివేగంతో బాధ్యత రహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయి.ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు. ప్రధాన రహదారి పై నిరంతర పెట్రోలింగ్ చేస్తూ రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన "షీ-లీడ్స్" మహిళా పోలీసుల శిక్షణ కార్యక్రమం

**-సీపీ గౌష్ ఆలం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** పోలీసు శాఖలో మహిళా ఉద్యోగులు కేవలం కార్యాలయ విధులకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించేలా కరీంనగర్ కమిషనరేట్ తీసుకున్న 'షీ–లీడ్స్'(She-Leads) కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పేర్కొన్నారు.కమిషనరేట్ కేంద్రంలో రెండు దశల్లో 102 మంది మహిళా కానిస్టేబుళ్లు,షీ–టీమ్స్ సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.క్షేత్రస్థాయి సవాళ్లకు సమగ్ర శిక్షణ.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ..“మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షించగలం” అని ఉద్ఘాటించారు.శారీరక,మానసిక దృఢత్వమే లక్ష్యంగా ఈ శిక్షణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కేవలం మాటల్లో కాకుండా చేతల్లో 'మేమున్నాం'అనే భరోసాను కల్పించేలా మహిళా బ్లూ కోల్ట్స్ సిద్ధమయ్యారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**శిక్షణలోని ముఖ్యాంశాలు:**

**అన్ ఆర్మ్డ్ కంబాట్ (కరాటే):** ఆత్మరక్షణతో పాటు ఆపదలో ఉన్న పౌరులను రక్షించే మెళకువలు.

**నిరసనల నిర్వహణ:** ధర్నాలు, ఆందోళనల సమయంలో మహిళా నిరసనకారులను మానవీయంగా, సమర్థవంతంగా అదుపు చేసే విధానాలు.

**సంపూర్ణ ఆరోగ్యం:** విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేందుకు 'స్ట్రెస్ మేనేజ్‌మెంట్', ఆరోగ్య పరీక్షలు, న్యూట్రిషన్ ఫుడ్ క్లాసెస్ మరియు ఆర్థిక నిర్వహణ(Financial Management) పై నిపుణులచే అవగాహన.

**విజిబుల్ పోలీసింగ్‌లో మహిళలే కీలకం**

'విజిబుల్ పోలీసింగ్'లో భాగంగా మహిళా బ్లూ కోల్ట్స్ వీధుల్లో గస్తీ నిర్వహించడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో భద్రతాభావం రెట్టింపు అవుతుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో విధుల్లోకి చేరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి, కరాటే మాస్టర్ వసంత్ కుమార్, ఇతర ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**-ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఇళ్ల మంజూరు**
**-నూతన మహిళా సంఘ భవనానికి శ్రీకారం**
**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 22 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని పెదవిలి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు మరియు నూతన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవం చేసి గ్రామంలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనుల కోసం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ.. పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అడుగులు వేస్తూ దశలవారీగా ప్రగతిలోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఈరోజటి వరకు ?67 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఉచిత బస్సు,5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,సన్న బియ్యం పంపిణీ,గ్యాస్ సబ్సిడీ మరియు ఇతర సంక్షేమాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేయడం జరుగుతుందని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 6503 ఇందిరమ్మ చీరలు పంపిణీకి సిద్ధం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** కమాన్‌పూర్ మండలంలో 6503 చీరలు శనివారం మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రానికి చేరుకున్నాయి. కమాన్ పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లోని మహిళలకు 6503 మందికి ఒక్కొక్క చీర పంపిణికి రంగం సిద్దమైంది.ఇందులో కమాన్‌పూర్ గ్రామ పంచాయతీకి 2042 చీరలు,జూలపల్లి గ్రామ పంచాయతీకి 1178 చీరలు, పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీకి 523 చీరలు, సిద్ధిపల్లె గ్రామ పంచాయతీకి 223 చీరలు, గొల్లపల్లి గ్రామ పంచాయతీకి 185 చీరలు, గుండారం గ్రామ పంచాయతీకి 849 చీరలు, నాగారం గ్రామ పంచాయతీకి 548 చీరలు, పేరపల్లి గ్రామ పంచాయతీకి 314 చీరలు, రొంపికుంట గ్రామ పంచాయతీకి 637 చీరలు చొప్పున మంజూరు అయ్యాయి.

## చిన్నారులకు పోషక విలువలు గల ఆహారం తినిపించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 22 :** చిన్నారులకు పోషక విలువ గల ఆహారాలు తినిపించాలి అని రొంపి కుంట గ్రామ కార్యదర్శి ఝాన్సీ అన్నారు. శనివారం రొంపిగుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన మహిళలకు గ్రామ కార్యదర్శి ఝాన్సీ చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఆటపాటల ద్వారా విద్య నేర్పడం పిల్లల బరువు తీయడం ఎత్తు తీయడం ప్రతి తల్లి అంగన్వాడి సెంటర్ కు రావాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని ఝాన్సీ సూచించారు. ప్రతి ఒక మహిళ పిల్లలకు తమ పాలు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 22 :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ప్రతి విద్యార్థి గుండెల్లో దేశభక్తిని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఆముద రాజు, సిరికొండ రాజన్న, జిల్లా కార్యదర్శి సాంబారి కళావతి, నాయకులు సత్యనారాయణ, దశరథరెడ్డి, గంగారాం, రమేష్, రాము, రాజేందర్, భాస్కర్, సంతోష్, పవన్ సింగ్, పుష్పరెడ్డి, లావణ్య, గోపి, భానుప్రియ, లక్ష్మి, పద్మ, లక్ష్మి, కవిత, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేగు తెంచుకు పుట్టిన బిడ్డకు వెల.. 5 లక్షలకు బేరం

**- 7 రోజుల పసికందు విక్రయ యత్నం భగ్నం**
**- కరీంనగర్ టూ టౌన్ పోలీసుల మెరుపు దాడి**
**- తల్లితో సహా మధ్యవర్తుల అరెస్ట్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** పురిటి వాసన కూడా పోకముందే,కేవలం 7 రోజుల వయ సున్న పసికందును విక్రయించడానికి యత్నించిన ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పేదరికం,భర్త వదిలేసా దన్న కారణంతో కన్నతల్లే బిడ్డను అమ్మకానికి పెట్టడం,దానికి మధ్యవర్తు లు సహకరించిన ఘటన నగరంలో కలకలం రేపింది.

**ఘటన వివరాలు:**

వైజాగ్ కు చెందిన శీలం సాయిశ్రీ (22) అనే మహిళకు భర్తతో విభేదాలు రావడంతో గర్భిణిగా ఉన్న ఆమెను హైదరాబాద్ కు చెందిన స్నేహితులు అభినవ్, హీనా ఆశ్రయం కల్పించారు. నవంబర్ 14న సాయిశ్రీ గాంధీ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, సాయిశ్రీ ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న అభినవ్, హీనా.. బిడ్డను పోషించడం కష్టమని, ఎవరికైనా అమ్మితే డబ్బులు వస్తాయని ఆమెను నమ్మించారు. ఇందుకు సాయిశ్రీ ఒప్పుకోవడంతో, హీనా తనకు తెలిసిన పల్లవి, భవాని అనే మధ్యవర్తుల ద్వారా కరీంనగర్ లో బేరం కుదుర్చుకున్నారు.

**నాటకీయ పరిణామాలు:**

రూ. 5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న ముఠా, నవంబర్ 20న కారులో (అశోక్ అనే డ్రైవర్ తో) కరీంనగర్ చేరుకున్నారు. స్థానిక పెళ్లిళ్ల బ్రోకర్ భవాని సూచన మేరకు నగరంలోని ఆర్య ఆసుపత్రి వద్దకు వెళ్లి బిడ్డను కొనుగోలుదారులకు చూపించారు. అయితే అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరగడం, అనుమానాస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన ఓ ఆటో డ్రైవర్ వెంటనే 'డయల్ 100'కు సమాచారం అందించారు.పోలీసులు అప్రమత్తం కావడంతో భయపడిన ముఠా అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రయత్నిం చింది. నిందితులను కిసాన్ నగర్ పెళ్లిళ్ల బ్రోకర్ భవాని ద్వారా రూ. 5 లక్షలు నగదు తీసుకుంటుండగా, కరీంనగర్ టూ టౌన్ పోలీసులు (SI జె.అరుణ్ బృందం) దాడి చేసి వారిని పట్టుకున్నారు.

**స్వాధీనం:**

నిందితుల వద్ద నుండి పసికందును రక్షించి, విక్రయానికి తీసుకున్న నగదును (5 లక్షలను ) మరియు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లి సాయిశ్రీ, మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, కారు డ్రైవర్ అశోక్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోక్సో కేసుల్లో 60 రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలి

**-పోలీస్ స్టేషన్ల నిర్వహణ, సైబర్ నేరాల అవగాహనపై అధికారులకు దిశానిర్దేశం**
**-కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ,పెండింగ్ కేసులు,రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై నవంబర్ నెలకు సంబంధించిన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధి కారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

**పోక్సో చట్టం కేసులు:**

కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం 63 పోక్సో కేసులు దర్యాప్తులో ఉన్నాయని, ఇందులో 32 కేసుల్లో నిర్ణీత గడువులోగా ఛార్జ్ షీట్లు దాఖలు కాలేదని సీపీ అసహనం వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో నివేదిక వచ్చిన తేదీ నుండి 60 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**దర్యాప్తులో ఉన్న కేసులు :**

కమిషనరేట్ వ్యాప్తంగా 2,540 కేసులు దర్యాప్తు దశలో ఉన్నాయని, వీటిలో చాలా వరకు అనవసరంగా పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్, కొత్తపల్లి స్టేషన్లలో పరిమితికి మించి కేసులు పెండింగ్లో ఉన్నాయి. సాక్షుల విచారణ, ఎఫ్.ఎస్.ఎల్ రిపోర్టులు, సి.సి నెంబర్ల సేకరణలో జాప్యం లేకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కేవలం పెండింగ్ సంఖ్యను తగ్గించుకోవడానికి కేసులను దాచిపెట్టడం సహించేది లేదన్నారు.

**రోడ్డు భద్రత - ప్రమాదాల నివారణ :**

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా ఎల్.ఎం.డి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తించారు. ప్రతిరోజు ఉదయం 7-10 గంటల వరకు, సాయంత్రం 4-7 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి.అతివేగం , ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలి.జమ్మికుంట ఫ్లైఓవర్, కొత్తపల్లి-జగిత్యాల రోడ్డులోని ప్రమాదకర ప్రాంతాల్లో రేడియం బోర్డులు, డివైడర్లు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

**గంజాయి మరియు మాదకద్రవ్యాలు :**

గంజాయి,ఇతర మాదకద్రవ్యాల విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.ముఖ్యంగా ఆసుపత్రుల నుండి అనస్థీషియా మందులు బయటకు వచ్చి మత్తు కోసం వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై నిఘా ఉంచాలన్నారు. అనుమానితులు, హిస్టరీ షీటర్లపై డ్రగ్ టెస్ట్ కిట్లను ఉపయోగించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

**చోరీ సొత్తు మరియు మొబైల్ రికవరీ:**

ప్రాపర్టీ అఫెన్సెస్ (దొంగతనాలు)లో రికవరీ శాతం 42.77% మాత్రమే ఉందని, దీనిని మెరుగుపరచడానికి స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన 6,242 ఫిర్యాదులలో రికవరీ శాతం కేవలం 30% మాత్రమే ఉందని, గత 6-7 నెలలుగా ఇందులో పురోగతి లేదని సీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. మొబైల్ రికవరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

**హిట్ అండ్ రన్ కేసులు - పరిహారం:**

గుర్తు తెలియని వాహనాలు ఢీకొట్టి వెళ్ళిపోయిన కేసులలో, బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చే పరిహారం (చనిపోయిన వారికి రూ. 2 లక్షలు, తీవ్ర గాయాలైన వారికి రూ. 50,000) అందేలా చూడాలన్నారు. బాధితులకు నోటీసులు ఇచ్చి ఆర్.డి.ఓ. ఆఫీసులో దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని, ఇది పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని తెలిపారు.

**రౌడీ షీటర్లపై నిఘా :**

రాష్ట్రవ్యాప్తంగా పలువురు హిస్టరీ షీటర్లు నేరాలకు పాల్పడుతున్నట్లు గమనించామని, వీరిపై కఠిన నిఘా ఉంచాలని సీపీ ఆదేశించారు.ప్రతి నెలా 10వ తేదీన 50 శాతం మందిని, 20వ తేదీన మిగిలిన 50 శాతం మంది రౌడీ షీటర్లను ఖచ్చితంగా తనిఖీ చేయాలి.ఆచూకీ లేని రౌడీ షీటర్ల వివరాలు సేకరించాలి. వారు వేరే ప్రాంతంలో నివసిస్తుంటే ఆయా పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.వీరిపై పెండింగ్లో ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్లను వెంటనే అమలు చేయాలి.

**డ్రంక్ అండ్ డ్రైవ్ :**

రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. మండల స్థాయి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజుకు కనీసం ఒక కేసు, ఇన్స్పెక్టర్/ఎస్.హెచ్.ఓ స్టేషన్ల పరిధిలో మరిన్ని కేసులు నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఎల్.ఎం.డి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తక్కువగా ఉన్నాయని,పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

**అక్రమ రవాణా & జూదం :**

ఇసుక: అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలి. కరీంనగర్ టూ టౌన్, త్రీ టౌన్, రామడుగు, గంగాధర స్టేషన్ల పరిధిలో ఇసుక కేసులు నమోదు కాకపోవడంపై సీపీ ఆరా తీశారు. గ్రామాల్లో గస్తీ నిర్వహించి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు.

**రేషన్ బియ్యం :** పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలి. బియ్యం పంపిణీ జరిగే తేదీల్లో నిఘా ఉంచాలి.

**జూదం :** పేకాట/జూదం ఆడేవా నిఘా పెంచి,కఠిన చర్యలు తీసుకోవాలి.

ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి , మాధవి , శ్రీనివాస్ , శ్రీనివాస్ జి, వేణుగోపాల్, విజయకుమార్, వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి



**-హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి**
**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**
**-ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట నవంబర్ 22 :** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్,గజసింగవరం, గోరంటాల,గంభీరావుపేట, లింగన్నపేట,ముస్తఫానగర్,ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్,పదిర, రాగట్లపల్లి,నారాయణపూర్, ఎల్లారెడ్డిపేట,బొప్పాపూర్, తిమ్మాపూర్, కిషన్ దాస్ పేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు.ధాన్యం కుప్పలు, తేమ శాతం తదితర అంశాలు పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు.రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసు కోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.కార్యక్ర మంలో గంభీరావుపేట,ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు మారుతి రెడ్డి,సుజాత తదితరులు ఉన్నారు.

# సమీకృత మార్కెట్ పనులు పూర్తి చేయాలి



**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 22 :** నగరంలోని సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు.వినియోగదారులకు త్వరితగతిన మార్కెట్ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ మాట్లాడారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల కోసం ప్రత్యేక క్యాంపు ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత మందులను తీసుకోవాలని అన్నారు.కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్, ఈఈ సంజయ్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

